తిరుపతి,

తేది : 16.06.2022.

## పత్రిక ప్రకటన

## ఏ.పి.ఆర్.సెట్-2021 స్పాట్ అడ్మిషన్స్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 2021-22 విద్యాసంవత్సరానికి గాను పిహెచ్.డి కోర్సులో చేరదలచిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరవచ్చని, ఏ.పి.ఆర్.సెట్-2021లో ర్యాంక్ సాధించి, ఇంతవరకు వెబ్ ఆప్షన్‌ద్వారా పిహెచ్.డి సీటు పొందని అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓ.మహమ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్, సైన్స్, మేనేజ్‌మెంట్, కామర్స్, ఇంజనీరింగ్‌లకు సంబంధించిన కోర్సుల్లో పిహెచ్.డి చేరదలచిన, ఆసక్తికలిగిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని వారు చెప్పారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆయా ప్రిన్సిపాల్స్ కార్యాలయాల్లో **18 జూన్, 2022న,** ఉదయం 9 గంటలనుండి జరిగే అడ్మిషన్ ప్రక్రియకు సంబంధిత ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని వారు చెప్పారు. కోర్సుకు సంబంధించిన ఫీజును ఆ రోజే చెల్లించి అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. దీనికోసం ఏ.పి.ఆర్.సెట్-2021 రాసి, ర్యాంక్ పొంది వెబ్ ఆప్షన్ ద్వారా మొదటి, రెండవ ఫేజ్‌లలో పిహెచ్.డి సీటు పొందని విద్యార్థులు మాత్రమే అర్హులని, అలాంటి వారు మాత్రమే పైన తెలిపిన తేదీన స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావాలని కోరారు. **వెబ్ ఆప్షన్ ద్వారా మొదటి, రెండవ ఫేజ్‌లలో అడ్మిషన్ పొందినవారు స్పాట్ అడ్మిషన్లకి అనర్హులని** తెలియజేశారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సీట్లకు మాత్రమే అడ్మిషన్లు ఇవ్వబడతాయని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పిహెచ్.డి సీట్ల వివరాలు **www.svuniversity.edu.in** అనే వెబ్‌సైట్‌లో చూడవచ్చని తెలిపారు.

ఇట్లు

రిజిస్ట్రార్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం